www.aksharadarbar.com
గురువారం 20, జూన్ 2024
అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక వరంగల్ | సంపుటి :02 | సంచిక :118 | పేజీలు : 04 | వెల : 05

రూ.341 కోట్లు కట్టండి !

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డికి మైనింగ్ శాఖ నోటీసులు
- పటాన్ చెరు ఎమ్మెల్యే కుటుంబంపై అక్రమ మైనింగ్ ఆరోపణలు
- మహిపాల్ రెడ్డి, బంధువుల నివాసాల్లో ఏకకాలంలో సోదాలు
- విలువైన పత్రాలను స్వాధీనం చేసుకున్న అధికారులు

04

03

సర్టిఫికెట్ కావాలా.. రూ.5000 కొట్టు!

స్కూలు, కాలేజీలు ప్రారంభం అవడంతో విద్యార్థులకు కులం, ఆదాయం, నివాస పత్రాలు మీ సేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకొని తహశీల్దార్ కార్యాలయం చుట్టూ తిరిగిన సమయానికి సర్టిఫికెట్లు ఇవ్వడం లేదనేది జగమెరిన సత్యం. దానికి కారణాలు ఎన్ని ఉన్నా నడికూడ తహశీల్దార్ కార్యాలయంలో ఒక అధికారి తాజాగా జనన ధ్రువీకరణ పత్రానికి రూ.5 వేలు అడిగినట్లు తెలిసింది. తన సర్టిఫికెట్ ఇచ్చేందుకు అధికారికి బాధితుడు రూ.5 వేలు ఫోన్ పే ద్వారా పంపినట్లు నడికూడ మండలంలో ప్రచారం జోరుగా సాగుతోంది. ఒక అధికారు సర్టిఫికెట్లకు డబ్బులు తీసుకోవడం, ఆ డబ్బు కూడా తన ఫోన్ పే ద్వారా పొందటం పట్ల ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. ఏదేమైనా అధికారులు విద్యార్థుల చదువులకు సహాయం చేసే వారిగా ఉండాలి తప్ప నిరోధకంగా ఉండకూడదనేది విద్యార్థుల కోరిక.

– అక్షర దర్బార్, పరకాల

అర్బన్ పోస్ట్.. ది బెస్ట్!

రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో అధికారుల బదిలీల పర్వం కొనసాగుతోంది. ఈ క్రమంలో ఎక్సైజ్ శాఖ లోనూ కొందరు అధికారుల బదిలీలు జరిగే అవకాశం ఉందని సమాచారం. సబ్ ఇన్ స్పెక్టర్ మొదలు ఉన్నతాధికారి వరకు స్థానచలనం కలగనున్నట్లు తెలుస్తోంది. గత నవంబర్ లో అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఎక్సైజ్ శాఖలో భారీగా ఉద్యోగుల బదిలీలు జరిగాయి. తాజాగా తెలంగాణ ప్రభుత్వం మరోమారు అధికారు స్థానచలనాలకు రంగం సిద్ధం చేసింది. అయితే ఆదాయం అధికంగా ఉండే కీలక స్థానాల్లో పోస్టింగ్ కోసం కొందరు అధికారులు తీవ్రంగా పోటీ పడుతున్నట్లు సమాచారం. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మొత్తం 17 ఎక్సైజ్ స్టేషన్ల కు గానూ ఆమ్ దాన్ ఎక్కువగా వచ్చే స్టేషన్ల పైనే అధికారులు గురి పెట్టినట్లు తెలుస్తోంది. అక్కడ పోస్ట్ కొడితే జాక్ పాట్ తగిలినట్లే అన్న చర్చ డిపార్ట్ మెంట్ లో నడుస్తోంది. ముఖ్యంగా అర్బన్ ప్రాంతాల్లో కొలువు కోసం ఎంత ఖర్చు చేసేందుకుకైనా కొందరు అధికారులు వెనుకాడటం లేదనే టాక్ వినిపిస్తోంది.

– అక్షర దర్బార్, ప్రత్యేక ప్రతినిధి

- అర్బన్ ప్రాంతాల్లోని స్టేషన్లకు ఫుల్ డిమాండ్
- వైన్ షాపులతోపాటు బార్ లుండటమే కారణం
- ఒక్కోషాపు నుంచి నెల వారీగా ఫిక్స్ డ్ అమౌంట్
- చూసీచూడనట్లు ఉన్నందుకు ఆమ్యామ్యాల బాగోతం

02

మరిన్ని కథనాలు రేపటి సంచికలో

ఎక్సైజ్ శాఖలో అనుకున్న స్థానం పోటా పోటీ

- అంచనాలను ఆమోదించిన కౌన్సిల్
- బీఆర్ఎస్ కార్పొరేటర్ల నిరసన
- మేయర్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు..
- కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ గా తోట వెంకన్న నియామకం
- అభినందించిన ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు

03

రూ. 650 కోట్ల 12 లక్షలు!

బల్దియా 2024-2025 ముసాయిదా బడ్జెట్

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

అర్బన్ పోస్ట్ ది బెస్ట్!

- ఎక్సైజ్ శాఖలో పోస్టింగ్ ల కోసం పోటా పోటీ
- అర్బన్ ప్రాంతాల్లోని స్టేషన్లకు ఫుల్ డిమాండ్
- వైన్ షాపులతోపాటు బార్లు ఉండడమే కారణం
- ఒక్కోషాపు నుంచి నెల వారీగా ఫిక్స్ డ్ అమౌంట్
- చూసీ చూడనట్లు ఉన్నందుకు ఆమ్యామ్యాల బాగోతం
- నిబంధనల ఉల్లంఘనతో ఆమ్యామ్యాల కిక్కు

అక్షర దర్బార్, ప్రత్యేక ప్రతినిధి:

రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో అధికారుల బదిలీల పర్వం కొనసాగుతోంది. ఈ క్రమంలో ఎక్సైజ్ శాఖలోనూ కొందరు అధికారుల బదిలీలు జరిగే అవకాశం ఉందని సమాచారం. సబ్ ఇన్‌స్పెక్టర్ మొదలు ఉన్నతాధికారి వరకు స్థానచలనం కలగనున్నట్లు తెలుస్తోంది. గత నవంబర్‌లో అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఎక్సైజ్ శాఖలో భారీగా ఉద్యోగుల బదిలీలు జరిగాయి. తాజాగా తెలంగాణ ప్రభుత్వం మరోమారు బదిలీలకు రంగం సిద్ధం చేసింది. అయితే ఆధాయం అధికంగా ఉండే కీలక స్థానాల్లో పోస్టింగ్ కోసం కొందరు అధికారులు తీవ్రంగా పోటీ పడుతున్నట్లు సమాచారం. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మొత్తం 17 ఎక్సైజ్ స్టేషన్లకుగాను ఆమ్దాన్ ఎక్కువగా వచ్చే స్టేషన్లపైనే అధికారులు గురి పెట్టినట్లు తెలుస్తోంది. అక్కడ పోస్ట్ కొడితే జాక్‌పాట్ తగిలినట్లే అన్న చర్చ డిపార్ట్‌మెంట్‌లో నడుస్తోంది. ముఖ్యంగా అర్బన్ ప్రాంతాల్లో కొలువు కోసం ఎంత ఖర్చుచేసేందుకుకైనా కొందరు అధికారులు వెనకాడటంలేదనే టాక్ వినిపిస్తోంది.

- అర్బన్ ప్రాంతంలో యమ గిరాకీ..

ఆబ్కారీ శాఖలో అర్బన్ ప్రాంతంతోకూడిన ఎక్సైజ్ స్టేషన్లలో పోస్టింగ్‌కు గిరాకీ ఉంది. వైన్ షాపులతోపాటు బార్ షాపులు ఉండటమే ఇందుకు కారణం. గ్రామీణ ప్రాంతాల్లో పలుచోట్ల మండలానికి ఒకటి నుంచి మూడు వైన్ షాపులు ఉన్నాయి. ఒక్క షాపు మాత్రమే ఉన్న మండలంలో సదరు షాపు నుంచి ఎక్సైజ్ శాఖకు ఎక్కువ మొత్తంలో ఆమ్యామ్యాలు అందుతున్నాయి. రెండు, మూడు షాపులు కలిగి ఉన్న మండలాల్లో ఈ లెక్కన కొంత తగ్గుతోంది. ఉదాహరణకు ఒకే ఒక్క షాపు ఉన్న మండలంలో నెలనెలా రూ.40 వేల చొప్పున, రెండు లేదా మూడు షాపులు ఉన్న మండలంలో షాపునకు రూ.30 వేల లెక్కన ఆబ్కారీశాఖలోని కొందరికి మామూళ్లు అందుతున్నట్లు సమాచారం.

- పట్టణాల్లోని షాపుల నుంచి...

జనగామ, తొర్రూరు, మహబూబాబాద్, పరకాల, భూపాలపల్లి తదితర పట్టణాల్లోని వైన్ షాపుల నుంచి ఎక్సైజ్ శాఖకు మండలాల్లోని వైన్ షాపుల ద్వారా అందుతున్న ఆదాయం కంటే తక్కువగా అందుతున్నట్లు తెలిసింది. అంటే షాపుల సంఖ్య ఎక్కువగా ఉండటం వల్ల ఈ పట్టణాల్లోని వైన్ షాపుల్లో ఒక్కోషాపు నుంచి నెల నెలా రూ.15 నుంచి రూ.20 వేల చొప్పున ఆబ్కారీ శాఖలోని కొందరు అధికారులు, సిబ్బందికి చేరుతున్నట్లు సమాచారం. ఇక వరంగల్ మహానగరంలో బార్, వైన్ షాపుల నుంచి వేరువేరు లెక్కన ఎక్సైజ్ శాఖలోని కొందరు అధికారులకు ఆమ్యామ్యాలు చేరుతున్నట్లు వినికిడి. బార్లు, వైన్ షాపులు ఉండే నగరంలో నెలనెలా ఒక్కో బారు, వైన్ షాప్ నుంచి రూ.10 నుంచి రూ.20 వేల చొప్పున మామూళ్లు వెళ్తున్నట్లు ప్రచారంలో ఉంది.

- ఎందుకంటే..

గ్రామీణ ప్రాంతాల్లో ఒక మండలంలో రెండు లేదా మూడు వైన్ షాపులకు లైసెన్సు ఉంటే రెండు షాపుల స్థానంలో ఒకే రిటైల్ కౌంటర్, మూడు షాపుల స్థానంలో రెండు కౌంటర్లలో మాత్రమే రీటైల్ అమ్మకాలు జరుగుతుండగా, మొత్తానికి ఒక వైన్ షాపు క్లోజ్ ఉంటుంది. దీనికి తోడు బెల్టు షాపులకు వైన్ షాప్ నుంచి ఇచ్చే మద్యం ధరల ఎమ్మార్పీ ఉల్లంఘన పట్ల మౌనంగా ఉంటుండటం, వైన్ షాపులు నిబంధనలకు పాతరేసి పర్మిట్ రూము ఒకటికి మించి గదులతో బార్ షాపుల్లాగా నిర్వహిస్తుండటం, బెల్ట్ షాపుల నిర్వహణ, బార్, వైన్ షాపులు గాని నిర్దేశిత వేళలు పాటించకపోవడం తదితర కారణాలవల్ల చూసీచూడనట్లు ఉంటున్నందుకు మద్యం షాపుల యజమానులు ఎక్సైజ్ శాఖకు నెలనెలా ఫిక్స్ డ్ అమౌంట్ సమకూర్చుతున్నట్లు సమాచారం. అంతేకాదు గుడుంబా తయారీ కోసం బెల్లం దిగుమతి చేసుకొని తయారీదారులకు సరఫరా చేస్తున్న కొందరు వ్యాపారాలు కూడా వివిధ ఎక్సైజ్ స్టేషన్లలో పనిచేస్తున్న కొందరు అధికారులకు నెలవారీగా అవగాహన మేరకు సమర్పించుకుంటున్నట్లు తెలిసింది.

- మొత్తం 17 ఎక్సైజ్ స్టేషన్లు ..

ఉమ్మడి వరంగల్ జిల్లాలో మొత్తం 17 ఎక్సైజ్ స్టేషన్లు ఉన్నాయి. ఇవి జనగామ, స్టేషన్ ఘన్‌పూర్, పాలకుర్తి, తొర్రూరు, మహబూబాబాద్, గూడూరు, నర్సంపేట, ములుగు, ఏటూరు నాగారం, కాటారం, భూపాలపల్లి, పరకాల, కాజీపేట, హనుమకొండ, వరంగల్ అర్బన్, ఖిలా వరంగల్, వర్ధన్నపేట. కాగా వీటిలో.. హనుమకొండ, కాజీపేట, వరంగల్ అర్బన్, ఖిలా వరంగల్ ఎక్సైజ్ స్టేషన్లలో పోస్టింగ్‌కు ఫుల్ డిమాండ్ ఉంది. ముఖ్యంగా తొర్రూరు, మహబూబాబాద్, కాటారం ఎక్సైజ్ స్టేషన్ల పరిధిలో క్రైమ్ రేట్ ఎక్కువ. నిబంధనల ఉల్లంఘన వల్ల ఆబ్కారీ శాఖలో కొందరికి ఆమ్యామ్యాలు కిక్కు ఇస్తున్నట్లు ప్రచారంలో ఉంది.

డీఎస్సీ షెడ్యూల్ పై ప్రభుత్వం స్పష్టతనివ్వాలి

- ప్రిపరేషన్ గడువు పొడిగించాలి...
- కేయూ విద్యార్థి నాయకుడు మంద ప్రవీణ్

అక్షర దర్బార్, కేసముద్రం : డీఎస్సీ షెడ్యూల్ పై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పష్టతనివ్వాలని,టెట్ లో అర్హత సాధించిన అభ్యర్థులకు ప్రిపరేషన్ గడువును పెంచాలని కేయూ విద్యార్థి నాయకుడు మంద ప్రవీణ్ అన్నారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 11,062 పోస్టులతో డీఎస్సీ నోటిఫికేషన్ రిలీజ్ చేసిందని, మే లో జరిగిన టెట్ పరీక్షలో ఉత్తర్ణులై డీఎస్సీకి అర్హత సాధించిన అభ్యర్థులకు రాష్ట్ర ప్రభుత్వం మూడు నెలల ప్రిపరేషన్ గడువునివ్వాలని కోరారు. డీఎస్సీలో టెట్ మార్కులకు వెయిటేజీ ఉందని వారు టెట్ పరీక్షకు పూర్తిస్థాయిలో సన్నద్ధం అయ్యారని తెలిపారు. డీఎస్సీ, టెట్ సిలబస్‌లు వేర్వేరుగా ఉన్న అంశాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం అభ్యర్థులకు న్యాయం జరిగేలా నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ అంశాలన్నింటిని ప్రభుత్వం పరిగణలోకి తీసుకుని డీఎస్సీని మరో మూడు నెలల తర్వాత నిర్హించ◌ేలా చర్యలు చేపట్టాలన్నారు. అలాగే బదిలీలు, పదోన్నతులతో ఖాళీ అయిన పోస్టులను ప్రస్తుతం నోటిఫికేషన్ కు కలిపి మొత్తం 25 వేల మెగా డీఎస్సీగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.

సన్మానిస్తున్న మల్లేశం గౌడ్

ఉద్యోగార్థులు ఇతరులకు ఆదర్శంగా నిలవాలి

కంటెస్టేడ్ ఎమ్మెల్యే మల్లేశం గౌడ్

అక్షర దర్బార్, పరకాల : ఉద్యోగాలు సాధించిన యువకులు ఇతరులకు ఆదర్శంగా నిలవాలని పరకాల కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆముదాలపెల్లి మల్లేశం గౌడ్ అన్నారు. శాయంపేట మండలం పెద్దకోడెపాక గ్రామానికి చెందిన కోగిల అనిల్, కోగిల సుమన్ సివిల్ కానిస్టేబుల్స్ గా ఎంపికైన సందర్భంగా వారిని మల్లేశం గౌడ్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత అనుకున్న లక్ష్యాన్ని సాధించి సొంత గ్రామాలకు సేవ చేయాలని కోరారు. కార్యక్రమంలో కోగిల అర్జున్, సుకుమార్, మహేష్, సాయి, విష్ణు, సిద్ధు, శివ, రాము, శ్రీకాంత్, రాజేష్, సుమన్, చరణ్, దయాకర్, చంటి పాల్గొన్నారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

అక్షర దర్బార్, దుగ్గొండి: నర్సంపేట మండలంలోని ముగ్దుంపురం సమీపంలో అక్రమంగా నిల్వ ఉన్న 50 క్వింటాళ్ల పీడీఎస్ రైసును టాస్క్ ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. కొమ్ము శివ, చంద్రమౌళి ఈ బియ్యం అక్రమంగా నిలువ చేసినట్లు గుర్తించారు. శివ, చంద్రమౌళిని అదుపులోకి తీసుకొని చెన్నారావుపేట పోలీసులకు అప్పగించారు. పట్టుకున్న పీడీఎస్ రైస్ విలువ రూ.1.30 లక్షలుగా ప్రకటించారు.

ఇంట్లో నిలువ ఉంచిన పీడీఎస్ బియ్యాన్ని పట్టుకున్న పోలీసులు

నులిపురుగుల నివారణకు అల్బెండజోల్ మాత్రలు వేయాలి

మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి

విద్యార్థులకు బుక్స్, దుస్తులు పంపిణీ

అక్షర దర్బార్, మేడ్చల్ /కాప్రా/జవహర్ నగర్ : చిన్నారుల్లో రక్తహీనతలేని సమాజానికి కృషి చేద్దామని, 1–19 ఏళ్ల పిల్లలకు నులిపురుగుల నివారణ మందులను వేయాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం జవహర్ నగర్ కార్పొరేషన్ పరిధిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మల్లారెడ్డి హాజరై మాట్లాడుతూ పిల్లల ఎదుగుదలలో లోపం సంభవిస్తే అనారోగ్యం పాలవుతారని, నట్టల నివారణ మందులు వేసుకుంటేనే పుష్టిగా ఉంటారని అన్నారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలు, దుస్తులు అందజేశారు. కార్యక్రమంలో మేయర్ శాంతి కోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్, మాజీ మేయర్ మేకల కావ్య, కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, డాక్టర్ శుష్మ, హెచ్ఎం అజామోహినుద్దీన్, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థినులకు అల్బెండజోల్ మాత్రలు వేస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

బడ్జెట్ కు మద్దతు తెలుపుతున్న కౌన్సిలర్లు

నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ కార్పొరేటర్లు, ఎమ్మెల్సీ శ్రీనివాస్ రెడ్డి

రూ.650 కోట్ల 12 లక్షలు!

- బల్దియా 2024-2025 ముసాయిదా బడ్జెట్
- అంచనాలను ఆమోదించిన కౌన్సిల్
- బీఆర్ఎస్ కార్పొరేటర్ల నిరసన
- మేయర్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు..
- కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ గా తోట వెంకన్న నియామకం
- అభినందించిన ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు

అక్షర దర్బార్, హనుమకొండ: వరంగల్ మహానగర పాలక సంస్థకు సంబంధించి 2024 – 2025 సంవత్సరానికి గాను ముసాయిదా బడ్జెట్ అంచనాలను మేయర్ గుండు సుధారాణి అధ్యక్షతన బుధవారం పాలకవర్గం ఆమోదించింది. వరంగల్ మహా నగర పాలక సంస్థ కార్యాలయం కౌన్సిల్ హాల్ లో మేయర్ గుండు సుధారాణి అధ్యక్షతన బడ్జెట్ సమావేశం జరిగింది. బల్దియా అకౌంట్స్ అధికారి బడ్జెట్ అంచనాలను వెల్లడించగా, 1/3 కోరంతో మెజారిటీ సభ్యులు అంగీకారం తెలపడంతో పాలకవర్గం బడ్జెట్‌ను ఆమోదించింది. రూ. 650 కోట్ల 12 లక్షల అంచనాలతో బడ్జెట్ రూపొందించారు. ఇందులో రూ.237 కోట్ల 2 లక్షలు సాధారణ పన్నుల ద్వారా, రూ. 410 కోట్ల 10 లక్షలు వివిధ గ్రాంట్ల ద్వారా సమకూరుతుందని అంచనా వేశారు. సమావేశంలో ఎమ్మెల్సీలు బస్వరాజు సారయ్య, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు, హన్మకొండ కలెక్టర్ పి ప్రావీణ్య, జీడబ్ల్యుఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాఖేడే, హన్మకొండ అదనపు కలెక్టర్ రాధిక గుప్తా, డిప్యూటీ మేయర్ రిజ్వాన షమీమ్ మసూద్, కార్పొరేటర్లు, బల్దియా వింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్పొరేటర్ల నిరసన

వరంగల్ మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన కౌన్సిల్ సమావేశానికి నల్ల కండువాలతో హాజరై బీఆర్ఎస్ కార్పొరేటర్లు నిరసన తెలిపారు. తెలంగాణ రాజముద్ర నుంచి కాకతీయ కళా తోరణం, చార్మినార్‌ను తొలగించొద్దంటూ ఓరుగల్లు ఖ్యాతిని కాపాడాలంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. అలాగే బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన మేయర్ గుండు సుధారాణి సభ్యత్వం రద్దుచేయాలని నినాదాలు చేశారు. సమావేశం నుంచి బయటకి వచ్చి కార్యాలయం ఆవరణలో మేయర్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. దీనికి పోటీగా కాంగ్రెస్ కార్పొరేటర్లు నినాదాలు చేయడంతో గందరగోళం నెలకొంది. పోలీసులు సర్దిచెప్పడంతో శాంతించారు. కార్యాలయం వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ గా తోట వెంకన్న..

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌లో కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్‌గా 10వ డివిజన్ కార్పొరేటర్ తోట వెంకన్న నియమితులయ్యారు. ఫ్లోర్ లీడర్ వెంకన్న ఛాంబర్‌ను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, మేయర్ గుండు సుధారాణి ప్రారంభించారు. ఈసందర్భంగా పుష్పగుచ్చం అందజేసి అభినందించారు. కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్‌గా ఎన్నికైన సందర్భంగా తోట వెంకన్నకు పలువురు కార్పొరేటర్లు శుభాకాంక్షలు తెలిపారు. కాగా తన నియామకానికి సహకరించిన నాయకులకు వెంకన్న కృతజ్ఞతలు తెలిపారు.

సర్టిఫికెట్ కావాలా..
రూ.5000 కొట్టు..

అక్షర దర్బార్, పరకాల: స్కూలు, కాలేజీలు ప్రారంభం అవడంతో విద్యార్థులకు కులం, ఆదాయం, నివాస పత్రాలు మీ సేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకొని తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరిగిన సమయానికి సర్టిఫికెట్లు ఇవ్వడం లేదనేది జగమెరిన సత్యం. దానికి కారణాలు ఎన్ని ఉన్నా నడికూడ తహసీల్దార్ కార్యాలయంలో ఒక అధికారి తాజాగా జనన ధ్రువీకరణ పత్రానికి రూ.5 వేలు అడిగినట్లు తెలిసింది. తన సర్టిఫికెట్ ఇచ్చేందుకు అధికారికి బాధితుడు రూ. 5 వేలు ఫోన్ పే ద్వారా పంపినట్లు నడికూడ మండలంలో ప్రచారం జోరుగా సాగుతోంది. ఒక అధికారు సర్టిఫికెట్లకు డబ్బులు తీసుకోవడం, ఆ డబ్బు కూడా తన ఫోన్ పే ద్వారా పొందటం పట్ల ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. ఏదేమైనా అధికారులు విద్యార్థులకు చదువులకు సహాయం చేసే వారిగా ఉండాలి తప్ప నిరోధక ఉండద నేది విద్యార్థుల కోరిక.

టీయూడబ్ల్యూజే(ఐజేయూ) రాష్ట్ర కమిటీలో
జిల్లాకు సముచిత స్థానం

అక్షర దర్బార్, హనుమకొండ: టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర తృతీయ మహాసభల సమావేశం రెండు రోజులు జరిగాయి. ఈ మహాసభ సందర్భంగా నూతన రాష్ట్ర కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. కమిటీలో ఉమ్మడి వరంగల్ జిల్లాకు సముచిత స్థానం కల్పిస్తూ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా గాడిపెల్లి మధు గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా కాంకణాల సంతోష్, పెండెం వేణుమాధవ రావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారికి ఉమ్మడి జిల్లా నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గాడిపెల్లి మధు గౌడు, కంకణాల సంతోష్, వేణుమాధవ్ రావు మాట్లాడుతూ తమను ఏకగ్రీవంగా ఎన్నుకున్న నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

రాష్ట్ర కమిటీలో ఎన్నికైన ఉమ్మడి జిల్లా నాయకులు

చిన్నారిని ఆశీర్వదించిన రాణా ప్రతాప్ రెడ్డి

అక్షర దర్బార్, నల్లబెల్లి : నల్లబెల్లి మండల కేంద్రానికి చెందిన తంగెళ్ళపెల్లి అర్చన – రాజు చారి దంపతుల కుమార్తె సిరి చందన నూతన వస్త్రాల పుష్పాలంకరణ వేడుక నర్సంపేట పట్టణంలోని పద్మశాలి గార్డెన్ లో గురువారం జరిగింది. వేడుకలకు వరంగల్ జిల్లా బీజేపీ నాయకుడు గోగుల రాణా ప్రతాప్ రెడ్డి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఆయనవెంట నల్లబెల్లి, నర్సంపేట మండలాల బీజేపీ అధ్యక్షులు బొద్దిరెడ్డి ప్రతాప్, గంగిడి మహేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు తడుక వినయ్, గూడూరు సందీప్, తాల్లపెల్లి రాము, పట్టణ ఇంచార్జీ గుడిపూడి రాధకృష్ణ, చెన్నారావుపేట మండల నాయకులు దుంకదువ్వ రంజిత్, ఎర్ర రాజు, బానోత్ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారిని ఆశీర్వదిస్తున్న రాణాప్రతాప్ రెడ్డి

పట్టణ సమస్యలు పరిష్కరించాలి

కమిషనర్ కు వినతి పత్రం ఇచ్చిన బీజేపీ నాయకులు

అక్షర దర్బార్, పరకాల : పరకాల మున్సిపాలిటీ పరిధిలో పేరుకుపోయిన సమస్యల వెంటనే పరిష్కరించాలని కోరుతూ బీజేపీ పరకాల పట్టణ అధ్యక్షుడు మార్త భిక్షపతి ఆధ్వర్యంలో గురువారం మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం ఇచ్చారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాచం గురుప్రసాద్, రాష్ట్ర నాయకులు దేవునూరి మేఘనాథ్, పరకాల పట్టణ ప్రధాన కార్యదర్శి గాజుల నిరంజన్, ఉపాధ్యక్షులు నాగేల్లి రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం ఇస్తున్న బీజేపీ నాయకులు

శ్రీ వేద స్కూల్లో అల్బెండజోల్ మందుల పంపిణీ..

అక్షయ దర్బార్, పరకాల : శాయంపేట మండలం పెద్దకోడెపాక గ్రామంలోని శ్రీ వేద పాఠశాలలో నేషనల్ డీవార్మింగ్ డే సందర్భంగా గురువారం విద్యార్థులకు నట్టల నివారణ మందులను ప్రభుత్వ వైద్యుడు అభినందన్ రెడ్డి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు విజయ్, ఉపాధ్యాయులు వేద, ప్రియాంక, శ్రీవాణి, సల్మా, మౌనిక, ఏఎన్ఎం సరళ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

చిన్నారులకు నట్టల నివారణ మందులు వేస్తున్న వైద్యులు

ఎమ్మెల్యే దొంతికి ఘన స్వాగతం

అక్షర దర్బార్, నర్సంపేట : విదేశీ పర్యటన ముగించుకొని స్వదేశానికి వచ్చిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం ఘన స్వాగతం పలికారు. 10 రోజులుగా అమెరికాలోని ఆటా సభలతో పాటు కెనడాలో పలు కార్యక్రమాలకు హాజరై స్వదేశానికి విచ్చేసిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి శంషాబాద్ ఎయిర్ పోర్టులో స్వాగతం పలికి సన్మానించారు.

రూ.341 కోట్లు కట్టండి!

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డికి మైనింగ్ శాఖ నోటీసులు
- పటాన్ చెరు ఎమ్మెల్యే కుటుంబంపై అక్రమ మైనింగ్ ఆరోపణలు
- మహిపాల్ రెడ్డి, బంధువుల నివాసాల్లో ఏకకాలంలో సోదాలు
- విలువైన పత్రాలను స్వాధీనం చేసుకున్న అధికారులు

అక్షర దర్బార్, హైదరాబాద్: తెలంగాణలో ఈడీ సోదాలు మరోసారి కలకలం రేపుతున్నాయి. ఎన్నికల ముందు వరకు ఐటీ, ఈడీ సోదాలతో తెలంగాణ రాజకీయం వేడెక్కిన విషయం తెలిసిందే. ఎన్నికలు పూర్తైన తర్వాత కూడా ఈడీ సోదాలతో తెలంగాణ రాజకీయం ఆసక్తిరేపుతోంది. తాజాగా పటాన్ చెరు బీఆర్ఎస్ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఇంట్లో ఈడీ అధికారులు తనిఖీలు చేపట్టారు. గురువారం తెల్ల వారుజామున 4 గంటల నుంచి మొత్తం మూడు చోట్ల 40 అధికారులు తనిఖీలు నిర్వహించారు. మహిపాల్ రెడ్డి బంధువులకు రియల్ ఎస్టేట్స్, మైనింగ్ ఇంకా ఎన్నో బిజినెస్ లు ఉన్నట్టు ప్రచారం జరుగుతోంది. వీటిలో మహిపాల్ రెడ్డి కూడా వాటా ఉందని ఆరోప ణలు వెల్లువెత్తడంతో ఈడీ రైడ్స్ చేపట్టినట్లు తెలుస్తోంది. నిజాంపేటలోని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ఇంట్లోనే కాకుండా.. నిజాంపేటలోని వారి బంధువుల ఇళ్లలో కూడా సోదాలు చేపట్టారు. గతంలో రూ.341 కోట్లు చెల్లించాలని మైనింగ్ అధికారులు నోటీసులు ఇచ్చారు. ఇదే కేసులో గతంలో గూడెం మహిపాల్ రెడ్డి సోదరుడు మధుసూదన్ రెడ్డి అరెస్ట్ అయిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఆయన బెయిల్‌పై విడుదలయ్యారు. కాగా ఓ ఖరీదైన కారును గుర్తించడంతోపాటు, విలువైన పత్రాలను ఈడీ అధికా రులు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. సీనరేజీ, పెనాల్టీ కలిపి గతంలో మధుసూదన్‌రెడ్డి గతంలో 3 వందల 41 కోట్లు చెల్లించాలని మైనింగ్ అధికారులు నోటీస్ ఇచ్చారు. కాగా ఈడీ సోదాల విషయం నియో జకవర్గంలో చర్చనీయాంశంగా మారింది. బీఆర్ఎస్ పార్టీలో కలకలంరేపుతోంది.

-పన్నుల ఎగవేతే కారణం!

భూగర్భ గనులశాఖకు భారీగా సీనరేజ్ నిధులు ఎగవే సినట్లు ఆరోపణలు రావడంతో ఈడీ సోదాలు చేసినట్లు తెలుస్తోంది. మధుసూదన్ రెడ్డి బినామీ పేర్లతో వ్యాపారం చేస్తున్నట్లు ఈడీ గుర్తించింది. 72.8 లక్షల మెట్రిక్ టన్నుల మెటల్ తవ్వేసి కేవలం 40. 8 లక్షల మెట్రిక్ టన్నులకే సీనరేజ్ చెల్లించినట్లు తెలుస్తోంది. గతంలో లక్డారం గనుల వ్యవహారంలో వీరిపై పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు అయ్యింది. ఈ కేసు ఆధారంగానే ఈడీ సోదాలు చేస్తున్నట్టు తెలుస్తోంది. సోదాల సమయంలో గూడెం మహిపాల్ రెడ్డి సోదరుల ఇళ్ల వద్ద కేంద్ర బలగాలతో బందోబస్తు ఏర్పాటుచేశారు. మరోవైపు మహిపాల్ రెడ్డి ఇంటికి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివస్తు న్నారు. వారిని అదుపు చేసేందుకు కేంద్రబలగాలతో భద్రత ఏర్పాటుచేశారు. ఇదిలా ఉండగా మహిపాల్ రెడ్డి అల్లుడు తాజాగా రూ.3కోట్ల ఖరీదైన విలాసవంత మైన కారు కొన్నట్లు సమాచారం.

నీట్ పేపర్ లీక్ నిజమే..

- పరీక్షకు ఒకరోజు ముందే ప్రశ్నాపత్రం అందింది
- విచారణలో కీలక విషయాలు వెల్లడించిన నిందితులు
- కేంద్ర దర్యాప్తు సంస్థతో ఎంక్వయిరీకి నో చెప్పిన సుప్రీంకోర్టు..
- కౌన్సెలింగ్ నిలిపివేతకు నిరాకరణ..
- ఆందోళనలో విద్యార్థులు, తల్లిదండ్రులు
- దేశవ్యాప్తంగా సంచలనంగా మారిన లీకేజీ అంశం

అక్షర దర్బార్, ఢిల్లీ: దేశవ్యాప్తంగా వైద్య విద్యలో ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్ ఎగ్జామ్– 2024 పేపర్ లీక్ అయినట్లు కన్ఫర్మ్ అయింది. ఇదే విషయాన్ని అరెస్టు అయిన నలుగురు ఒప్పుకు న్నారు. పోలీసు విచారణ ఈ విషయం వెలుగులోకి రావడంతో దేశవ్యాప్తంగా సంచలనంగా మారింది. నీట్ పేపర్ లీకేజీ కేసులో అఖిలాష్, ధనాపూర్ మున్సిపల్ కౌన్సిల్ కు చెందిన జూనియర్ ఇంజనీర్ సికిందర్ యాదవ్ మరో ఇద్దరు నితీష్ కుమార్, అమితా నందను బీహార్ పోలీసులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. పరీక్షకు ముందు రోజు రాత్రి సమాధానాలతో సహా పేపర్ తమ చేతికి అందిందని అనురాగ్ పోలీసుల విచారణలో కీలక విషయాలు వెల్లడించారు. పరీక్ష ముందు రోజునే తమకు ప్రశ్నపత్రం వచ్చింది. సమాధానాలు గుర్తుపెట్టుకున్నాం. మరుసటి రోజు ఎగ్జామ్లో అవే ప్రశ్నలు వచ్చాయి. ఎగ్జామ్ తర్వాత మమ్మల్ని పోలీసులు పోలీసులు అరెస్టు చేశారని నిజం ఒప్పుకున్నారు. నీట్ ప్రశ్నాపత్రానికి ఒక్కొక్కరికి 30 లక్షల రూపాయలు ఖర్చు అవు తుందని అమిత్ తనతో చెప్పారని సికిందర్ ఆరోపించారు. జూన్ 4న రాత్రి తమకు పేపర్ అందిందని అన్సర్లు బట్టిపట్టి మరుసటి రోజు ఎగ్జామ్లో రాసినట్లు ఒప్పుకున్నారు.

కౌన్సెలింగ్ నిలిపివేయలేం..

మరోవైపు నీట్ ఎగ్జామ్ పేపర్ లీకేజీ వ్యవహారంపై సీబీఐ విచారణ జరపాలన్న విజ్ఞప్తిని సుప్రీంకోర్టు తిరస్కరించింది. కేంద్ర దర్యాప్తు సంస్థతో ఎంక్వయిరీకి నో చెప్పింది. అలాగే నీట్ 2024 కౌన్సిలింగ్‌ను నిలిపివేయడానికి నిరాకరించింది. ఈ వ్యవహారంపై దాఖలైన నాలుగు పిటిషన్లపై బుధవారం విచారణ చేపట్టింది. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీకి నోటీసులు జారీ చేసింది. దీనిపై రెండు వారాల్లో వివరణ ఇవ్వాలని ఆదేశించింది. తదుపరి విచారణను వచ్చే నెల ఎనిమిదికి వాయిదా వేసింది.

నగల దుకాణంలో చోరీ..

- యజమానిని కత్తితో పొడిచి నగదుతో పరారైన దుండగులు

అక్షర దర్బార్, మేడ్చల్: పట్టపగలే దొంగలు బరితె గించారు. జ్యువెలరీ షాపులో చొరబడి యజమానిని కత్తితో పొడిచి డబ్బులు ఎత్తుకెళ్లారు. ఈ ఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం... మేడ్చల్ పట్టణంలోని పోలీస్ స్టేషన్ పక్కన గల జగదాంబ జ్యువెలర్స్ షాప్‌కు గురువారం మధ్యాహ్నం 1.15 గంటల ప్రాంతంలో పల్సర్ బైక్ మీద ఇద్దరు దుండగులు వచ్చారు. చాకుతో షాప్ యజమాని శేషరాంను పొడిచి డబ్బులు ఎత్తుకెళ్లారు. వీరిలో ఒక వ్యక్తి హెల్మెట్ ధరించగా, మరో వ్యక్తి ముసుగు వేసుకొని వచ్చాడు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు వివ రాలను సేకరిస్తున్నారు. మేడ్చల్ ఏసీపీ శ్రీనివాస్ రెడ్డి, సీఐ సత్యనారాయణ దర్యాప్తు చేపట్టారు. దొంగల కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

సికింద్రాబాద్ ఆల్ఫా హోటల్ పై కేసు..

యాజమాన్యానికి నోటీసులు..

రూ.లక్ష జరిమానా

అక్షర దర్బార్, హైదరాబాద్: సికింద్రాబాద్‌లోని ఆల్ఫా హోటల్‌లో రెండు రోజుల క్రితం ఆహార భద్రత టాస్క్‌ఫోర్స్ అధికారులు తనిఖీలు చేపట్టారు. తనిఖీలకు సంబంధించిన విషయాలను గురువారం వెల్లడించారు. హోటల్ యాజమాన్యం ఆహార భద్రత ప్రమాణాలు పాటించట్లేదని అధికారులు తెలిపారు. హోటల్‌లో పాడిపోయిన మటన్‌తో బిర్యానీ చేసినట్లు గుర్తించారు. అలాగే కస్టమర్లకు ఫ్రిడ్జ్‌లో పెట్టిన ఆహారం వేడిచేసి ఇవ్వడమే కాకుండా నాసికరం వస్తువులు ఉపయోగిస్తున్నట్లు తనిఖీల్లో బయట పడిందని పేర్కొన్నారు. కిచెన్ కూడా అపరిశుభ్రంగా ఉండటమే కాకుండా దుర్గంధం వెదజల్లుతుందని గుర్తించిన అధికారులు నోటీసులు జారీ చేసి రూ. లక్ష జరిమానా విధించారు.

గ్రూప్ -1 అభ్యర్థులకు న్యాయం చేయాలి

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

అక్షర దర్బార్, హైదరాబాద్: గ్రూప్ 1 అభ్యర్థుల డిమాండ్ న్యాయమైనదని, నిరుద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయంచేయాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రిలిమ్స్ నుంచి 1:100 చొప్పున మెయిన్స్ కు ఎంపిక చేయాలని కోరారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ను గ్రూప్–1 అభ్యర్థులు కలిశారు. గ్రూప్–1 మెయిన్స్ కోసం ప్రిలిమ్స్ నుంచి 1:100 చొప్పున ఎంపిక చేసేలా చూడాలని నిరుద్యోగులు కోరారు. నాలుగేళ్లలో మూడుసార్లు గ్రూప్ 1 పరీక్షలను రద్దు చేయడం వల్ల నిరుద్యోగులకు తీవ్ర నష్టం జరిగిందని నిరుద్యోగులు తెలిపారు. రాష్ట్రంలో అధికారంలోకి వస్తే 1:100 చొప్పున మెయిన్స్ కు ఎంపిక చేస్తామని గత ఎన్నికల్లో కాంగ్రెస్ నేతలు హామీ ఇచ్చిన విషయాన్ని సైతం నిరుద్యోగులు గుర్తు చేశారు. సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి నిరుద్యో గులకు న్యాయం జరిగేలా చూస్తానని బండి సంజయ్ హామీ ఇచ్చారు.

నీట్ పరీక్షను తక్షణమే రద్దు చేయాలి

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు
- హనుమకొండలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

అక్షర దర్బార్, హనుమకొండ: నీట్ పరీక్షను తక్షణమే రద్దు చేయాలని, పేపర్ లీకేజీ ఘటనపై జ్యుడీషియల్ విచారణ జరపాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. గురువారం హనుమకొండ కాళోజీ జంక్షన్‌లో సీపీఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసి ధర్నా నిర్వహిం చారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. నీట్ పరీక్ష ఫలి తాల్లో ఎన్నడూ లేని టాప్ స్కోర్ వచ్చిన 67 మందిలో ఆరుగురు హర్యా నాలోని ఒకే పరీక్ష కేంద్రంలో పరీక్ష రాయడంతో పలు అనుమానాలు తలెత్తాయని అన్నారు. నీట్ పరీక్ష కు ఒక రోజు ముందే మే 4న పక్కా ప్లాన్ ప్రకారం పేపర్ లీక్ చేయడం, ఇందుకోసం బీహార్ కు చెందిన ముఠా 35 మంది విద్యార్థుల నుండి రూ. 30 లక్షల చొప్పున భారీ మొత్తంలో డబ్బు వసూలు చేసినట్లు తేలిందని తెలిపారు. నీట్ పరీక్ష లీకేజీకి బాధ్యత వహించి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ చైర్మన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

రేపు కేబినెట్ భేటీ..

రైతు సమస్యలే ప్రధాన ఎజెండా..

పలు కీలక నిర్ణయాలు ప్రకటించే చాన్స్

అక్షర దర్బార్, హైదరాబాద్: తెలంగాణ కేబినెట్ శుక్రవారం భేటీ కానుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో సాయంత్రం 4 గంటలకు మంత్రులు సమావేశం కానున్నారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఒక ప్రకటన విడుదల చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరగనున్న ఈ కేబినెట్ భేటీలో ప్రధానంగా రుణమాఫీ, రైతుభరోసా విధి విధానా లపై చర్చించే అవకాశం ఉంది. పంటల బీమా అర్హ తలపై మంత్రుల బృందం చర్చించనున్నారని సమాచారం. బడ్జెట్ సమావేశాలు, రాష్ట్ర కొత్త చిహ్నం, తెలంగాణ తల్లి విగ్రహంపై కేబినెట్‌లో చర్చించనున్నట్లు తెలుస్తోంది. దీంతో పాటు ధాన్యానికి రూ.500 బోనస్, డ్రిప్ ఇరిగేషన్‌కు ప్రోత్సాహం, ఉద్యానపంటల సాగుకు ప్రోత్సాహ కాలు, మార్కెటింగ్ వ్యవస్థ ఆధునీకరణపై మంత్రివర్గ సమావేశంలో చర్చించనున్నట్లు తెలిసింది. అదేవి ధంగా సాగునీటి రంగానికి ప్రాధాన్యం, ప్రాజెక్టుల సత్వర పూర్తి అంశాలపై చర్చించనున్నట్లు సమాచారం. అలాగే విద్యాకమిషన్, వ్యవసాయ కమిషన్ల ఏర్పాటుపై కూడా చర్చించే అవకాశం ఉన్నట్లు తెలిసింది.